# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 266 (కాంప్లిమెంటరీ కాపీ) 01-7-2024 పేజీలు : 12

Digital Edition



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969


## బాల రాముడి కోసం ప్రత్యేక విల్లు బాణం

### కొండగట్టులోవిల్లుబాణంకు ప్రత్యేక పూజలు


ప్రజా గొంతుక/ జగిత్యాల జిల్లా:



జూన్ 30అయోధ్య బాల రాముడి కోసం బంగారం, వెండి మిశ్రమాలతో ప్రత్యేకంగా తయారు చేసిన విల్లు బాణం ఉదయం కొండ గట్టుకు చేరుకుంది. దేశవ్యాప్తంగా ప్రముఖ ఆలయాలకు ఈ విల్లు బాణం తీసుకెళుతూ, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం అంజన్న సన్నిధికి చేరింది. నిజామాబాద్‌కు చెందిన శ్రీనివాస శర్మ అనే భక్తుడు బాల రాముడి కోసం ఈ బాణాన్ని తయారు చేయించాడు.ఈ బాణాన్ని దేశంలోని ప్రముఖ ఆలయాలను సందర్శింపజేసి చివరగా అయోధ్యకు తీసుకువెళ్లి బాలరాముడికి సమర్పి స్తామని శ్రీనివాస్ శర్మ తెలిపాడు.

ప్రస్తుతం ఈ బాణానికి కొండగట్టు అంజన్న సన్నిధి లో ప్రత్యేక పూజలు చేసిన ట్లు తెలిపాడు. కార్యక్రమం లో ఈవో చంద్రశేఖర్, ప్రధాన అర్చకుడు జితేంద్ర ప్రసాద్, స్థానచార్యుడు కపిందర్, ఉప ప్రధాన అర్చకుడు చిరంజీవి, భక్తులు పాల్గొన్నారు..

## నేటి నుంచి ఇంజనీరింగ్ అడ్మిషన్లు





ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

నేటి నుంచి ఇంజనీరింగ్ అడ్మిషన్లు

ఇంజినీరింగ్ కాలేజీల్లో ప్రవేశాల ప్రక్రియ జులై 1 నుంచి ప్రారంభం కానుంది. ఏపీఈఏపీసెట్-2024 అడ్మిషన్లకు సంబంధించి రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ సంచాలకురాలు బి.నవ్య నోటిఫికేషన్ విడుదల చేశారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపును 1 నుంచి 7వ తేదీలోపు పూర్తి చేయాలని పేర్కొన్నారు. జులై 4 నుంచి 10 వరకుసర్టిఫికెట్‌వెరిఫికేషన్‌ఉంటుందన్నారు. 8 నుంచి 12న వెబ్ ఆప్షన్, 16న సీట్లను కేటాయిస్తారు.

## తెలంగాణకు భారీ వర్ష సూచన



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

తెలంగాణలో 3 రోజుల పాటు భారీ వర్షాలు కురువనున్నట్లు హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. పలు జిల్లాల్లో రానున్న 3 రోజులు బలమైన ఈదురు గాలులుతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇవాళ ములుగు, భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్ మంచిర్యాల,జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని చెప్పింది. రేపు, ఎల్లుండి పలు జిల్లాల్లో వర్షాలు పడతాయని తెలియజేశారు

## రోబోలా నడిచిన రోహిత్ శర్మ



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::

దక్షిణాఫ్రికాపై అద్భుత విజయాన్ని నమోదు చేసిన భారత్.. టీ20 ప్రపంచకప్‌ను అందుకుంది. ఫైనల్లో గెలవడానికి దక్షిణాఫ్రికాకు ఎక్కువ అవకాశాలు ఉన్న స్థితిలో అద్భుతమే చేసి విశ్వవిజేతగా నిలిచింది.ఓటమి కోరల్లో నుంచి నమ్మశక్యం కాని రీతిలో పుంజుకున్న రోహిత్ సేన.. దక్షిణాఫ్రికా నుంచి విజయాన్ని లాగేసుకుంది. నరాలు తెగే ఉత్కంఠ మధ్య ముగిసిన ఫైనల్ పోరులో 7 పరుగుల తేడాతో గెలిచి.. 13 ఏళ్ల ప్రపంచకప్, 11 ఏళ్ల ఐసీసీ టోర్నీ నిరీక్షణకు తెరదించింది.భారత్ విశ్వవిజేతగా నిలిచిన వేళ టీమిండియా ఆటగాళ్ల ఆనందానికి అడ్డే లేకుండా పోయింది. మైదానంలో డాన్సులు చేస్తూ తమ ఆనందాన్ని పంచుకున్నారు.ఇక కెప్టెన్ రోహిత్ శర్మ సంతోషానికి అవధుల్లేకుండా పోయింది. మ్యాచ్ అనంతరం రోహిత్ రోబోలా నడుచుకుంటూ వచ్చి.. ప్రపంచకప్ ట్రోఫీని అందుకున్నాడు. రోహిత్ నడుచుకుంటూ వస్తుండగా.. ప్లేయర్స్ అందరూ చప్పట్లు కొట్టారు.

బీసీసీఐ సెక్రటరీ జై షా ట్రోఫీని రోహిత్‌కు అందించాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రోహిత్ రోబోలా నడిచిన తీరు అందరినీ ఆకట్టుకుంటోంది.

## 60 మందిని పెళ్లి చేసుకున్న మహిళ



సోషల్ మీడియాను షేక్ చేస్తోన్న న్యూస్

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::

ఓ మహిళ ఏకంగా 60 మందిని పెళ్లి చేసుకుని అందరి దృష్టిని తన వైపునకు తిప్పుకుంది. ప్రస్తుతం ఇదే వార్త సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఆస్ట్రేలియాకు చెందిన కార్లీ సారీ అనే 40 ఏళ్ల మహిళ కేవలం మూడు రోజుల్లో 60 మందిని పెళ్లి చేసుకుని సంచలనం సృష్టించింది. ఈ విషయంపై కార్లీ సారీ మాట్లాడుతూ.. 'ఒక్కరిని పెళ్లి చేసుకోవాలనే కాన్సెప్ట్ నాకు సూట్ కాదు. జీవితం అంతా ఓకే వ్యక్తికి అంకితం ఇవ్వడం ఇష్టం లేకనే ఇలా చేశాను. నా నిర్ణయాన్ని నేను గర్విస్తున్నాను. వాళ్లంతా నా జీవితంలో చాలా కీలకం కాబట్టి స్నేహితులందరినీ పెళ్లి చేసుకున్నాను. ఇందులోకేవలం పురుషులే కాకుండా మహిళలు కూడా ఉన్నారు. నేను వెడ్డింగ్ ఫొటోగ్రాఫర్ను కాబట్టి జీవితాన్ని మొత్తం వివాహాలతోనే గడుపుతాను' అని చెప్పుకొచ్చింది.

## ఇంటర్ ఫస్ట్ ఇయర్ ప్రవేశాల గడువు పెంపు



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::

ఇంటర్ ఫస్ట్ ఇయర్ ప్రవేశాల గడువు పెంపు. తెలంగాణ వ్యాప్తంగా 2024-25 విద్యా సంవత్సరానికి అన్ని రకాల కాలేజీల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో చేరేందుకు ప్రవేశాల గడువును పొడిగిస్తూ ఇంటర్ బోర్డు ప్రకటన వెలువరించింది. జులై 31వ తేదీ వరకు ఇంటర్ ప్రవేశాలకు అవకాశం కల్పిస్తూ గడువు తేదీని పెంచింది. కాగా జూన్ 28న టెన్త్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల కాగా.. ఈ పరీక్షలకు మొత్తం 51,237 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో బాలురు 31,625 మంది, బాలికలు 19,612 మంది ఉన్నారు.

## కమీషన్లు తీసుకుంటే ఖబర్దార్...



దళారులకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరికప్రజా గొంతుక న్యూస్ డెస్క్::'కొంత మంది దళారులు పీఎం విశ్వకర్మ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న వారి నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు మా ద్రుష్టికి వచ్చింది. ఖబడ్దార్.. అలాంటి దళారులను ఉపేక్షించే ప్రసక్తే లేదు. కఠిన చర్యలకు వెనుకాడబోం." అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు. దళారీ వ్యవస్థకు మోదీ ప్రభుత్వం వ్యతిరేకమన్నారు. ఈరోజు ఉదయం కరీంనగర్ లో పీఎం విశ్వకర్మ యోజన పథకం కోసం దరఖాస్తు చేస్తున్న పలువురు మహిళలు బండి సంజయ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. కొంత మంది ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం లబ్దిదారులుగా ఎంపిక చేస్తామంటూ కొంత మంది దళారులు కమీషన్లు దండుకుంటున్నారంటూ మంత్రి ద్రుష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ "పీఎం విశ్వకర్మ పేరుతో కమీషన్లు తీసుకుంటే సీరియస్ చర్యలుంటాయి. దళారీ వ్యవస్థకు మోదీ ప్రభుత్వం వ్యతిరేకం. ఇప్పటికే ఈ అంశం జిల్లా కలెక్టర్ రివ్యూ చేశారు. ఈ విషయంలో కలెక్టర్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. అయినా కొంత మంది స్టాంప్ ఫీజు పేరుతో, లబ్దిదారులను ఎంపిక చేస్తామనే పేరుతో డబ్బులు తీసుకుంటున్నట్లు, కమీషన్లు అడుగుతున్నట్లు మా ద్రుష్టికి వచ్చింది. అట్లాంటి వారిపై కఠిన చర్యలు తప్పవు.'అని పేర్కొన్నారు.పీఎం విశ్వకర్మ లబ్దిదారులకు న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ విషయంలో ఏదైనా ఇబ్బంది ఉంటే కలెక్టర్ ద్రుష్టికి తీసుకురావాలని సూచించారు. నిబంధనల పేరుతో ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. దరఖాస్తులను తిరస్కరిస్తే అందుకు గల కారణాలను దరఖాస్తుదారులకు అర్ధమయ్యేలా వివరించే బాధ్యత కూడా అధికారులకు ఉందన్నారు.

## మీ తల్లి పేరుతో మొక్కను నాటండి: మోదీ


ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 111వ ఎపిసోడ్ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆదివారం పలు అంశాలపై మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం తొలి మన్ కీ బాత్ కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా 'ప్లాంట్ ఫర్ మదర్' పేరుతో కొత్త ప్రచారం చేపడుతున్నాం. అమ్మ పేరుతో నేను ఒక మొక్క నాటాను. మీరు మీ తల్లితో లేదా, మీ అమ్మ పేరుతో మొక్కను నాటండి' అని అన్నారు.

## గూగుల్ మ్యాప్ నమ్ముకుంటే నదిలోకి తీసుకుపోయింది

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::



గూగుల్ మ్యాప్స్‌ను నమ్ముకొని పోతే.. నట్టేట ముంచింది

గూగుల్ మ్యాప్స్‌ను నమ్ముకొని ప్రయాణించిన యువకులకు చేదు అనుభవం ఎదురైంది. కేరళ కాసర్‌గోఢ్ జిల్లాకు చెందిన అబ్దుల్ రషీద్‌తో పాటు మరో యువకుడు ఆదివారం తె. జా కర్ణాటకలోని ఆసుపత్రికి బయలుదేరారు. ఈ సమయంలో గూగుల్ మ్యాప్స్‌ను ఉపయోగించారు. అయితే వారు ప్రయాణిస్తున్న కారు హఠాత్తుగా నదిలోకి దూసుకుపోయింది. నీటి ఉధృతికి కారు కొట్టుకుపోగా.. వారు చెట్టును పట్టుకొని ప్రాణాలతో బయటపడ్డారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరలయింది.

## చైర్మన్ యొక్క సహాయ సహకారాలతో డ్రైనేజ్ పైప్ లైన్ పనులను పూర్తిచేసిన కౌన్సిలర్



ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// నాగార్జునసాగర్ నియోజకవర్గం// నందికొండ మున్సిపాలిటీ//

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం నందికొండ మున్సిపాలిటీ చైర్పర్సన్ ఆధ్వర్యంలో స్థానిక పైలాన్ కాలనీలో 7వ,8వ వార్డులో డ్రైనేజీ పైప్ లైన్ పలిగిపోవడంవల్ల స్థానిక 10వ వార్డు కౌన్సిలర్ తిరుమలకొండ మోహనరావుకి వార్డు ప్రజలు విషయాన్ని తెలియజేసిన వెంటనే స్థానిక మున్సిపాలిటీ సిబ్బందిని పిలిపించి వారి సహాయంతో పైపులైనుకు సంబంధించిన మరమ్మత్తులు పూర్తి చేయించి కాలనీ వాసులకు సంబంధించి ఎటువంటి ఇబ్బంది కలగకుండా యధావిధిగా డ్రైనేజి పైప్ లైన్ సరఫరాను పునరుద్ధరించిన స్థానిక చైర్మన్ తిరుమలకొండ అన్నపూర్ణ ,10వ వార్డు కౌన్సిలర్ తిరుమలకొండ మోహన్ రావు పాల్గొన్నారు

## వలిమా రిసెప్షన్ లో పాల్గొన్న ట్రాన్స్ జెండర్ దంపతులు లింగ భవాని చిన్న



ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గము హాలియా మున్సిపాలిటీ పరిధిలో సాగర్ రోడ్లో ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు సయ్యద్ హైమద్, వలిమా రిసెప్షన్ లో పాల్గొన్న ట్రాన్స్ జెండర్ దంపతులు లింగాభవానీ చిన్న పాల్గొన్నారు

## హైదరాబాదులో రవీంద్ర భారతి జరిగే గోర్ బంజారా జాతీయ సమ్మేళన

ప్రజా గొంతుక డివిజన్ ప్రతినిధి సి రందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



రేపు హైద్రాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగే "గోర్ బంజారా జాతీయ సమ్మేళనానికి" దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ ఆహ్వానించిన లంబాడీ హక్కుల పోరాట సమితి మరియు బంజారా సేవ సంఘ నాయకులు లంబాడి స్టూడెంట్ ఆర్గనైజర్ విద్యార్థి సంఘాలు ఉన్నారు ఈ సభను విజయవంతం చేయాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో పాపా నాయక్,బాబురామ్ నాయక్,నాగేశ్వర్ నాయక్, రాంసింగ్ నాయక్,లక్పతి నాయక్,మీ సేవ రమేష్, కొర్ర రమేష్, గణేష్, రంగా, రాటీఐ రమేష్,మాకట్ లాల్, చంద్రబాబు, రమేష్, శుభాష్,తదితరులు ఉన్నారు

## దేవరకొండ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శాఖలో ఎస్ ఐ నందులాల్ పదవి విమరణ



ప్రజా గొంతుక జూన్ 30 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నందులాల్ పోలీస్ శాఖలో వివిధ హోదాలలో పని చేసి ఎస్ ఐ గా విధులు నిర్వహించి,పదవి విరమణ పొందుతున్న సంధర్భంగా నేడు దేవరకొండ పట్టణంలోని పెట్రోల్ బ్యాంక్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని, ఎస్ ఐ నందులాల్ శాలువా కప్పి,పూల మాలతో సత్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ఈ కార్యక్రమంలో దేవరకొండ టౌన్ సి ఐ నర్సింహులు,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, నాయిని మాధవ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్,మాజీ సర్పంచ్ పాప నాయక్,మాజీ సర్పంచ్ లక్పతి, శుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం సీపీఎం



ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్//నల్గొండ జిల్లా//నాగార్జునసాగర్ నియోజకవర్గం//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం మండలంలోని అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య పనులు ఎక్కడికి అక్కడ పేరుకుపోయి అస్తవ్యస్తంగా తయారయ్యాయని, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటిశ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్ లు ఆరోపించారు ఆదివారం ఆయా గ్రామాలలో వారు పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకొని వారు ఈ సందర్భంగా నిడమానూరు లో మాట్లాడుతూ. గ్రామపంచాయతీ పాలకవర్గాలపరిపాలన పూర్తయి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుందని, అధికారులు శాఖాపరమైనవిధుల వల్ల, గ్రామాలలో సమస్యలపై కేంద్రీకరించలేకపోతున్నారని వారన్నారు. గ్రామాలలో సమస్యలు ఎక్కడికక్కడ పేరుకుపోతున్నాయని, పారిశుద్ధ్య పనులు, వీధి దీపాలు, మంచినీటి, సమస్యలతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. అనేక గ్రామాలలో మంచింటి కొరత తీవ్రంగా ఉందని, వీధిదీపాలు రావట్లేదని, చెత్త పేరుకుపోయి మురికి కాలువలు కంపుకొడుతున్నపట్టించుకున్నవారేలేరని,సమస్యలపై ప్రజలు అధికారులకు ఫోను చేస్తే స్పందించడం లేదని వారు తెలిపారు. అధికారులు తమను అడిగేవారే లేరన్నట్లు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని, గ్రామాలకు వస్తున్నరో లేదో తెలియట్లేదని,వారన్నారు. గ్రామాలలో తీవ్రంగా ఉన్న మంచి నీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, వర్షాకాలం ప్రారంభమైతున్న సందర్భంగా రోడ్ల వెంట చెత్తాచెదారం లేకుండా చూడాలని,మురికి కాలువలు శుభ్రం చేయించి, పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి ముందు జాగ్రత్తగా అప్రమత్తత వహించాలని వారి సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు కుంచం శేఖర్,వింజమూరి శివ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## దేశానికి కీర్తిప్రతిష్టలు తెచ్చిపెట్టింది



విరాట్ కోహ్లీ ఫ్యాన్స్ వీరాభిమాని పి.మల్లేష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- దక్షిణాఫ్రికాపై 7 పరుగుల తేడాతో మొన్న భారత్ ఘనవిజయం సాధించింది. ఉత్కంఠభరితమైన ఫైనల్లో భారత్ గెలుపొందడంతో క్రికెట్ లవర్స్ సంబరానికి హద్దులే లేకుండా పోయాయి.టాపాకాయలు పేలుస్తూ మరోసారి దీపావళి పండగ జరుపుకున్నారు. టీమ్ ఇండియా రెండోసారి టీ20 ప్రపంచకప్ టైటిల్ సాధించింది.17 ఏళ్ల సుదీర్ఘ కాలం తర్వాత టీ 20 ప్రపంచకప్ గెలిచింది. టీ 20 ప్రపంచకప్‌లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ విరాట్ కోహ్లీ నిలిచారు. టీ 20 ప్రపంచకప్ మ్యాన్ ఆఫ్ టోర్నీ గా బుమ్రా నిలిచారు. ఈ సందర్భంగా విరాట్ కోహ్లీ ఫ్యాన్స్ వీరాభిమాని పి.మల్లేష్ టీ 20 వరల్డ్ కప్ విజయంపై అభినందనలు తెలియజేశారు. టీమిండియా దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టిందని భారత జట్టుపై ప్రశంసల జల్లు కురిపించారు. క్రికెట్ ప్రపంచంలో భారత్ కు ఎదురులేదని నిరూపించారని విరాట్ కోహ్లీ ఫ్యాన్స్ వీరాభిమాని పి.మల్లేష్ టీమిండియాను కొనియాడారు.

## ప్రైవేట్ స్కూల్లో యూనిఫామ్ పుస్తకాల పేరుతో దోపిడీ:

### సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు, పొరిక రాహుల్ నాయక్



ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పుస్తకాలు,ఫీజులు,యూనిఫాంల పేరుతో తల్లిదండ్రులను దోపిడీ చేస్తోంది.వేలాది రూపాయలు అడ్డగోలుగా ముక్కుపిండి వసూలు చేస్తున్నారు.దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తల్లడిల్లి పోతున్నారు.విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చదివించాలనే మోజులో, నానా అవస్థలు పడి వేలాది రూపాయలు చెల్లిస్తున్నారు.విద్యార్థుల తల్లితండ్రుల బలహీనలతను ఆసరాగా తీసుకొని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలు దోపిడీ చేస్తున్నారు. పాఠశాలలకు ఆట స్థలం కాని కనీస మౌళిక వసతులు గాని లేవు.విద్యాశాఖ అధికారులు ముడుపులు తీసుకొని ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు ఇస్తుండటంతో ఏళ్ల తరబడి కొన్ని ప్రైవేట్ పాఠశాలలు అలాగే నడుస్తున్నాయి. ఇదంతా ఒక ఎత్తుకాగా పుస్తకాలు,యూనిఫాం పేరుతో ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేని విదంగా దోపిడీ చేస్తు న్నారు.ఒక్కో విద్యార్థి నుంచి తరగతులను బట్టి రూ.4వేల నుంచి రూ.8వేలు వరకు పుస్తకాల కోసం,యూనిఫాంకు రూ.4 నుంచి రూ.6 వేలు వసూళు చేస్తున్నారు. ఎల్కేజీ చదవడానికి 24,000 ఫీజులు కూడా వసూలు చేస్తున్నారు.ప్రైవేట్ పాఠశాలలు అడ్డ గోలుగా వేలాది రూపాయలు వసూళ్లు చేయటం పట్ల విద్యార్థుల తల్లితండ్రులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.ఫీజు నోటీసు బోర్డులో నమోదు చేయాలి.ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు నియంత్రణను పక్కనపెట్టి ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు.ఫీజులు ఏ క్లాస్ కు ఎంత తీసుకుంటారు అన్నది నోటీసు బోర్డులో నమోదు చేయాలి.కానీ విద్యార్థి సంఘాలు పదే పదే చెబుతున్నా ఎవరూ పట్టించు కోవడం లేదు.ఫీజులు వసూలు తోపాటు, పుస్తకాల పేరుతో మరి కొంత లాగుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా లేక ప్రైవేటు మామూళ్ల మత్తులోనే ఉంటారా వేచి చూడాలి.ప్రైవేటు పాఠశాలలు కొన్ని నిబంధనల ప్రకారం నడవడం లేదు.పాఠశాలలకు మైదానాలు ఉండవు,రిజిస్ట్రేషన్ కోసం ఎక్కడో మైదానం చూపిస్తారు. అది ఎక్కడుందో విద్యార్థులకు ఎప్పటికీ తెలిసే పరిస్థితి ఉండదు.రోడ్డు పక్కనే విద్యా సంస్థలు నడుపుతూ విద్యార్థు లను శబ్ద కాలుష్యానికి గురి చేస్తున్నారు.చాలా స్కూళ్లలో ఫైర్ సేఫ్టీ కూడా ఉండడం లేదు.ఉన్నా నామమాత్రమేనని పాఠశాలలు నిర్వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.కనీసం ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఒక కమిటీ వేసి ములుగు నియోజక వర్గంలో ఉన్న, అన్ని ప్రైవేట్ పాఠశాలలపై మౌలిక వసతులు నోటీసు బోర్డు ప్రభుత్వ నియమాలను నిబంధన ప్రకారం నడుస్తున్నాయా లేదా అనే, విషయంపై ఒక కమిటీ వేసి విచారణ జరిపించి, నిబంధనలు పాటించని యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకునేలా చూడాలని, ములుగు జిల్లా కలెక్టర్ గారిని కోరుతున్నాము.

## చిన్నకొండూరు టీడిపి గ్రామ శాఖ అధ్యక్షులు గా తీగుళ్ల ఐలయ్య



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చిన్న కొండూరు తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తీగుళ్ల ఐలయ్య చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామం. తెలుగుదేశం పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ మండల పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి గ్రామ గ్రామాన కమిటీలు వేస్తున్న సందర్భంగా చిన్న కొండూరు గ్రామంలో జెండా ఆవిష్కరణ చేసి గ్రామ శాఖ అధ్యక్షునిగా తీగుల్ల ఐలయ్య ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పార్టీ పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషిచేసిన పార్టీ తెలుగుదేశం అని నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన బాధ్యతలు పార్టీ బలోపేతానికి తప్పకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, వర్కాల వెంకటేశం, గుమ్మడి అంజిరెడ్డి , నల్ల పర్వతాలు ,పాశం రఘుపతి, తడక కోటేశ్వర్ సుంకర్ జంగయ్య, చిలువేరు రాజు, గోవింద చారి, తిగుల చంద్రయ్య, డొప్ప ఇస్తారి, జగ్గయ్య, తదితరులు పాల్గొన్నారు

## హలో మాదిగ - ఛలో ఈదుముడి





ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

ఉద్యమం పుట్టిందే ఈదుముడిలో ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవంను జయప్రదం చేయండి.జిల్లా వెంకటేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడుముదిగొండ వెంకటేశ్వర్లుఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడునేడు 30 - 06 - 2024 ఆదివారం నాడు నల్గొండ జిల్లా కేంద్రంలో జూలై 7 నప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామం లో జరిగే మాదిగ జన జాతర సభ వాల్ పోస్టర్ మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 3 దశాబ్దాల ఉద్యమం ఎన్నో విజయాలను సాధించింది. మాదిగల ఆత్మ గౌరవం కాపాడుకున్న జాతి బిడ్డ లుగా ఈదుముడి మాదిగల పుణ్య క్షేత్రం గా వర్ధిల్లాలని , మాదిగల ఉద్యమాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన ఈదుముడి గ్రామానికి ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక గుర్తింపు ఇచ్చి ప్రతి సంవత్సరం జూలై 7 ఈదుముడి మాదిగల పుణ్య క్షేత్రం గా ప్రతి సంవత్సరం ప్రభుత్వమే మాదిగల జన జాతర ( ఈదుముడి పుణ్యక్షేత్రం ) గా నామకరణం చేసి నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డప్పు , చెప్పు ,సిర్ర ,సిటికెన పుల్ల , గూటం దెబ్బ శబ్దం తోనే సమ సమాజాన్ని నిర్మిస్తామని మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం తెలియ జేస్తుంది అని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం ఎమ్మార్పీఎస్ మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ ఎమ్మార్పీఎస్ మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఎమ్మెస్ఎఫ్ నాయకులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ , ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు ,డోల్ దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మాల్ల యాదయ్య , ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా కన్వీనర్ నారపాక అంజి మాదిగ , అందుగుల ఆనంద్ మాదిగ ,నారపాక లక్ష్మణ్ మాదిగ విద్యార్థి నాయకులు రాజు , సురేష్ ,శివ ,మహేష్ , బాబు ,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ అక్షరాస్యత కోసం కృషి చేయాలి
## అబ్దుల్ హఫీజ్



ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// మిర్యాలగూడ

మారుమూలగ్రామీప్రాంతాలలోసంపూర్ణఅక్షరాస్యతకోసంపనిచేయాలనిలోక్యతండాప్రాథమికపాఠశాలప్రధానోపాధ్యాయులుఅబ్దుల్‌హఫీజ్‌కోరారు. ఈనెల30నపదవీవిరమణపొందుతున్నజిల్లాపరిషత్‌ఉన్నతపాఠశాలత్రిపురారం,కాంప్లెక్స్‌ప్రధానోపాధ్యాయులుకర్నాటి వెంకటేశ్వర్లు 10 విరమణ సన్మాన సభశనివారంపాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నాటి వెంకటేశ్వర్లనుశాలువా,పూలమాలతో,ఘనంగాసత్కరించారు. పదవివిరమణపొందినతర్వాతసేవాకార్యక్రమాలతోపాటుపేదవిద్యార్థులవిద్యాభివృద్ధికోసంకృషచేసేగుంటుందనిహఫీజ్‌అభిప్రాయపడ్డారు. వెంకటేశ్వర్లుసేవలనుప్రశంసనీయమన్నారు. ఈసందర్భంగాఉపాధ్యాయ సంఘాల నాయకులు,త్రిపురారం హైస్కూల్ ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులుపలువురు వెంకటేశ్వర్లునీ శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## రైతులు జర జాగ్రత
### మోటార్ కేబుల్ దొంగలతో

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామం లోని పన్నాల రాజురెడ్డి వ్యవసాయ భూమి వద్ద గూడెంగడ్డ లోని మోటర్ కేబుల్ వైర్ దొంగలు కట్ చేసుకపోవటం జరిగినది. గత వారం రోజుల క్రితం నాలుగు మోటార్ వైర్ కట్ చేసిన ఘటన మరవకముందే ఇలాంటి అవాంఛనీయమైన కార్యక్రమాలు చేస్తున్నారు. కాబట్టి దీనికి బాధ్యులు ఎవరైన సరే వారిని శిక్షించాలని రాజురెడ్డి అన్నారు. మా వ్యవసాయ భూముల వద్ద ఎటువంటి తాగుడు అడ్డలు పెట్టినా బాగుండదు అని హెచ్చరించారు. దీనిపై పోలీస్ అదికారులు నిఘా పెట్టాలని కోరారు. ముందు ముందు ఇటువంటివి జరగకుండా చూడాలని కోరారు. మా వ్యవసాయ భూముల వద్ద ఎవ్వరూ అడ్డ పెట్టిన వాళ్లే దీనికి కారకులు అవుతారని అన్నారు. పోలీస్ అధికారులు కూడా తగిన హెచ్చరికలు జారిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈరోజు కేబుల్ వైర్ కట్ చేసుకొని పోయిన దొంగలు రేపు రేపు ఇంకా దేనికైనా తెగిస్తారనీ అన్నారు. కాబట్టి రైతులందరు దొంగల మీద ఒక నీఘా పెట్టాలని అన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ వాంకుడోత్ సత్తయ్య పదవి విరమణ



### కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు

ప్రజా గొంతుక జూన్ 30 డివిజన్ ప్రతినిధి సి రందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

ఆర్టీసీ డ్రైవర్ వాంకుడోతు సత్తయ్య పదవి విరమణ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఉద్యోగి పదవి విరమణ సహజమని ఆయన అన్నారు. భవిష్యత్తులో సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దసరా నాయక్,బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు రమావత్ తులసిరామ్ నాయక్,రాములు నాయక్ తదితరులు ఉన్నారు.

## మత్స సహకార సంఘం
## కార్మికులకు అండగా ఉంటుంది

మత్స సహకార సంఘం డైరెక్టర్ పేర్మొంపల్లి మొగులయ్య,గండి సిద్దయ్య



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చాపల గూడెం గ్రామానికి చెందిన పగిడాల బాలయ్య ముదిరాజ్ అనారోగ్యంతో నిన్న మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మత్స సహకార సంఘం ఆపద సమయంలో ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన చాపల గూడెం గ్రామ మత్స సహకార సంఘం డైరెక్టర్ పేర్మొంపల్లి మొగులయ్య మరియు గండి సిద్దయ్య ఆధ్వర్యంలో సంఘ సభ్యులు సమక్షంలో వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటి సాయప్ప, గండి భీమయ్య,చిట్టిల వెంకప్ప, బొల్ల కిష్టయ్య,కుటుంబ సభ్యులు, బసప్ప,రాములు,నర్సింలు, రాములు,మరియు చాపల గూడెం గ్రామం మాజీ సర్పంచ్ గండి లక్ష్మయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భారత క్రికెట్ జట్టు సరికొత్త చరిత్ర తిరగరాసింది

### రోడ్డ కిష్టయ్య విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్ పర్సన్ రోడ్డ అజయ్ కుమార్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- టీ 20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టుపై రోడ్డ కిష్టయ్య విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్ పర్సన్ రోడ్డ అజయ్ కుమార్ అభినందనలు తెలియజేశారు. టీమ్ ఇండియాకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భారత జట్టును చూసి గర్విస్తున్నామని కొనియాడారు. మీ విజయం మీ నాయకత్వానికి నిదర్శనం అని అన్నారు. సరికొత్త చరిత్ర తిరగరాసిందని రోడ్డ కిష్టయ్య విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్ పర్సన్ రోడ్డ అజయ్ కుమార్ ప్రశంసల జల్లు కురిపించారు. టీమిండియా విజయం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. భారత్ జట్టు టీ 20 వరల్డ్ కప్ గెలిచిన తీరు అద్భుతమని తెలిపారు.

ఇక 17 ఏళ్ల కళ నేరవేర్చిన టీమిండియా ఆటగాళ్లు రోహిత్ శర్మ విరాట్ – విరాట్ కోహ్లీ ఫైనల్ గెలుపు అనంతరం రోహిత్ శర్మచ కోహ్లీ టీ 20 క్రికెట్ రిటైర్‌మెంట్ ప్రకటించారు. వీడ్కోలు పలకడానికి ఇదే సరైన సమయమంటూ రోహిత్ చెప్పుకొచ్చారు. ఇదే తన చివరి టీ 20 వరల్డ్ కప్ అని కోహ్లీ ప్రకటించారు. పొట్టి కప్ గెలవడంతో భారతీయులందరూ సంతోషంలో మునిగితేలుతుండగా.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టీ 20 కి గుడ్‌బై చెప్పడంతో నిరాశ చెందుతున్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల భారతీయ జనతా పార్టీ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ గారి 111వ “మన్ కీ బాత్” కార్యక్రమం ను టెలివిజన్లో ప్రత్యక్ష ప్రసారం వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, ముత్యాల భూపాలరెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, కాసుల వెంకటేశం, కట్ట కృష్ణ, వనం ధనుంజయ, లగ్గోని పాండు గౌడ్, బడుగు కృష్ణ, కడవేరు పాండు, కొండూరు దుర్గయ్య, గోశిక నరహరి తదితరులు పాల్గొనడం జరిగినది.

## ఘనంగా (అంపన్న) పదవీ విరమణ సన్మాన కార్యక్రమం...



ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా అలంపురం,నియోజకవర్గంఅలంపూర్,ఏడిఆపరేషన్,సబ్,డివిజన్,పరిధిలోని మానవపాడుసెక్షన్ మండల లైన్ మెన్,గ్రేడ్ 1 గా పనిచేస్తున్న జి. అంపన్న పదవీ విరమణ కార్యక్రమం(30.06.2024) ఏడిఈ అలంపూర్ సయ్యద్,చిన్నమక్బుల్,ఆధ్వర్యంలోఘనంగానిర్వహించారు. ఈసందర్భంగా వారు అంపన్ననుశాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏడీఈ సయ్యద్ చిన్న మక్బుల్ భాష మాట్లాడుతూ, అంపన్న హెల్పర్ పోస్ట్ నుండి గ్రేడ్ 1 లైన్మెన్ దాకా(35)సంవత్సరాలుగాఅంచెలంచెలుగా ఎదిగారనికొనియాడుతూ,డ్యూటీలోసిన్సియర్,గాపనిచేసేవారని, ఏ డి ఏ మక్బుల్ పాషా కొనియాడారు.

1104,327,%ు%82 ఆర్టిజన్ అనుబంధసంఘాలజిల్లా నాయకులు,వివిధమండలాలఏఈలుమాట్లాడుతూ,డ్యూటీలోనిక్కచ్చిగా,నిస్వార్ధంగాపనిచేసేవారని ఈ సందర్భంగా వారు,అంపన్ననుకొనియాడారు.

ఈకార్యక్రమంలోఅలంపూర్,సబ్,డివిజన్,పరిధిలోనిఅలంపూర్,మానవపాడు, ఉండవెల్లి, శాంతినగర్ ఏఈలు మరియు (1104,327, హెచ్ 82) ఆర్టిజన్ అనుబంధ సంఘాల జిల్లా నాయకులు పి సాలన్న డి. ఉదయ్, శ్రీధర్ (సబ్ డివిజన్ జేఏవో) సబ్ డివిజన్ లీడర్ సతీష్ రెడ్డి, దాదాభాష సుగుణాకర్ చమురుదుపాషా( లైన్ఇన్స్పెక్టర్),శివ,బాలకృష్ణ, డి.వెంకట్రాములు,రాముడు,మద్దిలేటి,తదితరులుపాల్గొన్నారు.



## రైతు భరోసాను వెంటనే రైతు ఖాతాల్లో జమ చేయాలి.
## సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// నల్గొండ జిల్లా// నాగార్జునసాగర్ నియోజకవర్గం//



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రైతు భరోసాని వెంటనే జమ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఆదివారంస్థానికసిపిఎంపార్టీకార్యాలయంలోనాగార్జునసాగర్‌పార్టీ నియోజకవర్గ స్థాయి మండల కార్యదర్శిల జిల్లా కమిటీల సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర రైతు భరోసాను ఎకరాకు 5వేల నుండి 7500 వరకు పెంచుతామని మేము అధికారంలోకి రాగానే జమ చేస్తామని చెప్పారని అందుకోసం రైతు భరోసా పై విధివిధానాలు ప్రకటించి వెంటనే రైతు ఖాతాలో జమ చేయాలని కోరారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో విత్తనాలు ఎరువులు కూలీలు,దుక్కి దున్నడానికి ఇతర వ్యవసాయ పనులకు రైతులకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమై రోజులు గడుస్తున్న విత్తనాలు ఎరువులు సకాలంలో అందడం లేదని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీని వెంటనే చేసి కొత్తగా రుణాలు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజాసంపదైన బొగ్గు గనులను వేలం వేయడం దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టడమేనని వెంటనే బొగ్గు గనుల వేలాన్ని ఆపాలని లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బిజెపి సర్కార్ రైతులకు కనీస మద్దతు ధర చట్టాన్ని చేయాలని డిమాండ్ చేశారు. వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కున్ రెడ్డి నాగిరెడ్డి, సిహెచ్ లక్ష్మీనారాయణలులి మాట్లాడుతూ పార్టీని ప్రజా సమస్యల పై ఉద్యమాలకు సన్నద్ధం చేయడానికి జులై 8న నిడమనూర్ మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల విస్మరిస్తే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను,అవుత సైదయ్య, మండల కార్యదర్శులు దుబ్బ రామచంద్రయ్య, దైద శ్రీను మండల నాయకులు కత్తి శ్రీనివాస్ రెడ్డి, వేములకొండ పుల్లయ్య,జె రవి నాయక్, పి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 136 వారాలుగా జరుగుతున్న మహా అన్నదాన యజ్ఞం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





మీకోసం మేమున్నాం టీం చర్ల నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 136 వ వారం 30.6.2024 కార్యక్రమంలో భాగంగా. కీర్తిశేషులు శ్రీ పిన్నింటి లక్ష్మణరావు, టాటా గోల్డ్ షాప్, చర్ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పంపిన వితరణతో. చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 300 మందికి ఉచిత భోజనాలు పెట్టడం జరిగింది. గత 136 వారాలుగా జరుగుతున్న ఈ మహా యజ్ఞంలో ప్రతీ ఒక్కరూ తమ బాధ్యతగా ముందుకొచ్చి తమ వంతు సహకారం అందించాలని, ఈ విధంగా పేదవారి ఆకలి తీర్చడం అనేది ఎంతో పుణ్యకార్యమని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెంతుల వీర్రాజు,సొల్లంగి నాగేశ్వరరావు, పాశికంటి సంతోష్, పరిటాల రమణ మాష్టారు, ముమ్మనేని అరవింద్, గొట్టిపాటి శ్రీనివాసరావు, దొడ్డి సూరిబాబు,పున్నం రామకృష్ణ, దొడ్డి రమణారావు, దొడ్డ ప్రభుదాస్, పొనగంటి కృష్ణ,కొమరవరపు రవి, పోలూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్ రావు సేవలు చిరస్మరణీయం

ప్రజా గొంతుక జూన్ 30 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్కటికనేని లక్ష్మణ్ రావు సేవలు చిరస్మరణీయమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కొనియాడారు. ఆదివారం లక్ష్మణ్ రావు 80వ జయంతిని పురస్కరించుకొని పెద్దఅడిశర్లపల్లి మండలంలో అంగడిపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని కటికనేని లక్ష్మణ్ రావు విగ్రహానికి శ్రద్ధాంజలి ఘటించి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఆయన వెంట రేటినేని ముత్యపు రావు, కటికనేని మాధవ రావు, మదా సుధాకర్ గౌడ్,బొడ్డుపల్లి మహేందర్,తోటకురి పరమేష్,కొండల్,శ్రీను,తదితరులు ఉన్నారు.



# ఈదుల లక్ష్మణ్ కు జ్ఞాన బుద్ద పూర్ణిమా జాతీయ అవార్డు



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ మండలానికి వడ్డే లింగాపూర్ గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు ఈదుల లక్ష్మణ్ కుమార్ మానవ సేవే మాధవసేవ అనే మార్గంలో నడుస్తూ అనేక ప్రైవేటు వైద్యుల సహకారం మారుమూల ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి నీరుపేదల ఆరోగ్య అభివృద్ధికి తోడ్పారు కరోనా సమయంలో భయపడకుండా మారుమూల గ్రామాల్లోని ప్రజలకు వైద్య సేవలు అందించారు తగిన సలహాలు ఇస్తు గ్రామీణ ప్రాంతాలలో విశిష్టమైన సేవలను పేద ప్రజలకు అందించినందుకు గాను గుర్తించి కరీంనగర్ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారి జయంతి ఉత్సవాలు 2024 సందర్భంగా జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలుగు వెలుగు సాహితి వేదిక వారు జ్ఞాన బుద్ధ పూర్ణిమా జాతీయ అవార్డు గ్రహీతగా ఎంపిక చేసికరీంనగర్ జరిగిన పీవీ నరసింహారావు జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన కు అవార్డును ప్రధాన చేశారు

## చనిపోయిన పేదింటి కుటుంబాలను ఆదుకుంటున్న చేయూత సభ్యులు

ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:



యువత చేయూత అనే నినాదంతో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విదంగా సహాయం చేయాలన్న దృఢ సంకల్పంతో 23 మంది గ్రూప్ సభ్యులుగా ఏర్పాటు కావడం జరిగింది అందులో భాగంగా మండల కేంద్రానికి చెందిన నూకం చిన్న సాయిలు మరణించటంతో వారి కుటుంబ సభ్యులకి యువత చేయూత సభ్యుల ఆధ్వర్యంలో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోపున్న దినేష్, బాదమోని శ్రీనివాస్ గౌడ్,ఏటి కృష్ణ,నూకం వెంకటేష్,అబ్దుల్ ఖయ్యుమ్, పులిజాల రమేష్, బోల్లే శైలెష్, ఋషిపాక గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## గురుదేవ్ విద్యాలయం నందు ఇక నుండి జేఈఈ.నీట్ శిక్షణ తరగతులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.చర్ల మండలం

గురుదేవ్ విద్యాలయం నందు టాపర్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే ఐఐటి, జేఈఈ. నీట్ శిక్షణ తరగతులు నిర్వహించుటకు విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది.ఈ విద్యా సంవత్సరం గురుదేవ్ విద్యాలయం. టాపర్స్ అకాడమీ హైదరాబాద్ .హిడు హంట్ వైజాగ్ వారిచే ఒప్పందం కుర్చుకుని టాపర్స్ అకాడమీ హైదరాబాద్ ఉపాధ్యాయులచే ప్రత్యక్ష తరగతులు నిర్వహించనున్నాము. టాపర్స్ అకాడమీ తెలంగాణ లోని 8 ఇంటర్నేషనల్ స్కూల్స్ తో పాటు పలు సిబిఎస్ఈ పాఠశాలలతో ఒప్పందం కుదుర్చుకుని శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నది.ప్రస్తుత విద్యా సంవత్సరం మన గురుదేవ్ విద్యాలయం తో ఒప్పందం కుదుర్చుకుని సోమవారం నుండి ప్రత్యక్ష తరగతులు నిర్వహిస్తున్నామని తెలియజేస్తున్నాము. నేటి కార్యక్రమానికి టాపర్స్ అకాడమీ ఛైర్మన్ సిహెచ్.మోహన్ రావు హాజరై తల్లిదండ్రులకు ఈ కోర్సు పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు.హెచ్ జి వి.ప్రసాద్,అకడమిక్ కో ఆర్డినేటర్స్ ఎం.వి.సుబ్రహ్మణ్యం,జి.శ్రీనివాస్. మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## వర్షానీ కై ఎదురు చూస్తున్న రైతులు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



వర్షానీ కై ఎదురు చూస్తున్న రైతులు .వాన కాలంలో వర్షాలు లేక యాదాద్రి భువనగిరి.జిల్లా,చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలో గ్రామ రైతులు,మహిళలు గ్రామ దేవతలకు పూజలు జరిపారు. కప్పలమ కర్రకు కట్టి ఉరేగింపుగా తీసుకెళ్లారు.అనంతరం బోద్రా యికి,ముత్యాలమ్మకు నీళ్ల పోశారు ఈ కార్యక్రమంలో రైతులు మునగాల అమరేందర్ రెడ్డి కొంత్తం శ్రీనురెడ్డి గంగన బోయిన నర్సిహ్మా బొగ్గు అంజయ్య పిసాటి.ఉపేందర్ రెడ్డి పల్లె రాజు జిల్లాల పులయ్య ఎన్నపల్లి మల్లమ్మ మునుగాల సత్తయ్య ఎన్నపల్లి సునిత . బదం మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



రాయికల్ పట్టణ కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94 లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా రాయికల్ పట్టణ కేంద్రంలోని ఆర్.ఆర్ కన్వెన్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం రోజు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు నాగభుషణం, ఆనందరావు, బుచ్చిరెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాసాచారి, విద్యాసాగర్, జనార్దన్, రాఘవులు, రాజేంద్ర ప్రసాద్, వెంకటేశ్వర్ రావులను వేదికపైకి ఆహ్వానించి, పాదాభివందనం చేసి పూలమాలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం తమతో పాటు చదువుకొని మృతి చెందిన తమ మిత్రులకు ఘనంగా నివాళి అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని, ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కడకుంట్ల జగదీశ్వర్, ఇందూరి గంగాధర్, బోగ రాము, వాసం దిలీప్, తాటిపాముల శేఖర్, సురతాని భాగ్యలక్ష్మి, వాసాల శ్రీధర్, విరబత్తిని లక్ష్మణ్, పడాల తిరుపతి, పారిపెల్లి శ్రావణ్, పవన్ కుమార్, తీగుల్ల రాంరెడ్డి, సుధాకర్, నరేందర్ రెడ్డి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రూ.20లక్షలు ఇస్తే అంతా మేం చూసుకుంటాం..

లంబాడి, ఆదివాసీ సంఘాల రాకుండా మేం మేనేజ్ చేస్తాం..లేకుంటే మీ భూమిలో రాత్రికి రాత్రే గుడిశెలు వేయిస్తాం..బోడ వీరన్న, రామకృష్ణలకు చెందిన భూమిపైకి కొందరు దౌర్జన్యంభూమి లోనికి అక్రమంగా ప్రవేశించి బెదిరింపులు..బాధితుల ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఎస్ఐపలు సెక్షన్లు నమోదు చేసి రిమాండ్‌కు తరలింపు..

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి )జూన్ 30 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (చుంచుపల్లి



)'రూ.20లక్షలు ఇస్తే అంతా మేం చూసుకుంటాం.. లంబాడి, ఆదివాసీ సంఘాల రాకుండా మేం మేనేజ్ చేస్తాం..లేకుంటే మీ భూమిలో రాత్రికి రాత్రే గుడిశెలు వేయిస్తాం.." అంటూ భూమి లోనికి అక్రమంగా ప్రవేశించి బెదిరింపులు.. దౌర్జన్యానికి దిగడమే కాకుండా భూమిలో జెండాలు పాతేందుకు యత్నించి అడ్డుకున్న వారిపై సైతం దాడికి పాల్పడిన కొందరు వ్యక్తులపై కేసు నమోదు అయ్యింది. ఇందుకు సంబంధించిన బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..జూలూరుపాడు మండలం గోపాతండా పంచాయతీ పరిధిలోని మాచినపేటకు చెందిన బోడ వీరన్న, భూక్య రామకృష్ణ కలిసి దండమూడి రవీంద్ర అనే వ్యక్తి వద్ద రామాంజనేయ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, చుంచుపల్లి మండలం పరిధిలో గల సర్వే నెంబర్ 137/2అ/1/2, సర్వేనెంబర్ 137/2అ/2, 137/20/1/3లలో 10 ఎకరాల భూమినిఇ ఏడు కోట్లకు బేరం చేసి ది.25.10.2023న అడ్వాన్స్‌గా రూ.20 లక్షలు ఇచ్చారు. అనంతరం ఆ భూమిని డెవలప్ చేయుటకు కన్వర్షన్ పొందారు. సుమారు వారం రోజుల క్రితం లావుడియా ప్రసాద్, కొమరం బుచ్చయ్యతో పాటు మరి కొంత మంది వచ్చి మీరు భూమి కొన్నారు కానీ ఇది మొత్తం 1/70 యాక్ట్‌లో ఉన్నదని, ఇది ప్రభుత్వ భూమి అని, తాము గతంలో ఇక్కడ 200 మందితో గుడిసెలు వేయించినామని, తమకు, తమ పార్టీకి కొంత ఖర్చులు ఉన్నాయని చెప్పి ప్రసాదుకు, బుచ్చయ్యకు చేరో రూ.20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అడిగిన అమౌంట్ ఇస్తే ఆదివాసి సంఘాల నుండి ఎలాంటి ఇబ్బందులు రాకుండా బుచ్చయ్య చూసుకుంటాడని, లంబాడి సంఘాల నుండి లావుడియా ప్రసాదు చూసుకుంటాడని చెప్పారు. డబ్బులు ఇవ్వకపోతే భూమిలో రాత్రికి రాత్రే గుడిశలు వేయిస్తామని బెదిరించారు. గతంలో కొమరం బుచ్చయ్య మమ్మల్ని బెదిరించి మా వద్ద 50,000లు తీసుకున్నాడని తెలిపారు. మరలా తిరిగి ఈ నెల 28న మధ్యాహ్నం సుమారు 12 గంటలకు తమ భూమిలోనికి ట్రాలీ ఆటో, ఆటో, మోటార్ సైకిల్లా పై వచ్చిన లావుడియా ప్రసాద్, కొమరం బుచ్చయ్య, నూనావత్ రాంబాబు, బడ శ్రీనివాస్, బట్టు రాంజీ సంపత్, నందినితో పాటు మరి కొంతమంది అక్రమంగా సమావేశమై తమ భూమి లోనికి ప్రవేశించి భూమిలో గుంతలు తవ్వి నష్టం కలిగించారు. దీని విలువ సుమారు 25,000లు నష్టం వాటిల్లింది. జెండాలు పాతుతామని దౌర్జన్యం చేస్తూ మీకు భూమి ఇక్కడ ఎక్కడిది రా అని బూతులు తిడుతూ చేతులతో బోడ వీరన్నను, భూక్య రామకృష్ణపై దాడికి పాల్పడ్డారు. బాధితుడు బోడ వీరన్న ఫిర్యాదు మేరకు చుంచుపల్లి పోలీసులు లావుడియా ప్రసాద్, కొమరం బుచ్చయ్య, నూనావత్ రాంబాబు, టెడ్ శ్రీనివాస్, బట్టు రాంజీ సంపత్, నందినితో పాటు మరి కొంతమందిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ చేశారు. కాగా వీరి వెనుక పెద్దల హస్తం కూడా ఉందన్న చర్చ జోరుగా సాగుతోంది.

## పోలవరంలోకి పరిశీలించిన అంతర్జాతీయ నిపుణులు



ప్రజా గొంతుక న్యూస్, సిహెచ్ రమణ ప్రతినిధి, పోలవరం

పోలవరం ప్రాజెక్ట్ ఎందుకు నిలిచిపోయింది నిర్మాణంలో అడ్డంకులు ఏమిటి పనులు తిరిగి ఎలాగా ప్రారంభించాలి అనే పై అంతర్జాతీయ నిపుణుల బృందం పరిశీలిస్తుంది. 4 రోజుల పర్యటన భాగంగా కాపర్ డ్యాములు, డయ్యా ఫ్రామ్ వాళ్లను పరిశీలించిన అనంతరం పనులను పురోగతిపై నివేదిక ఇవ్వనన్నారు అంతర్జాతీయ న్యాయ పనులు బృందం పరిశీలిస్తుంది అమెరికా కెనడా నుంచి నలుగురు నిపుణులు వచ్చారు కేంద్ర రాష్ట్ర జలనరుల శాఖ అధికారులతో ఢిల్లీలో నిపుణులు బృందం సమావేశం అయ్యారు

## రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



సంపద సృష్టిస్తాం సంపదను ప్రజలకు పంచుతాం...మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యంఖమ్మంలో స్తంభాద్రి ఆసుపత్రిని ప్రారంభించిన డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలోని చింతకాని, మధిరలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనరాష్ట్ర సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు ఆదివారం ఖమ్మం పట్టణంలో ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించిన అనంతరం మధిర నియోజకవర్గంలోని చింతకాని, మధిర మండలంలోని పలు గ్రామాల్లో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి డిప్యూటీ సీఎం మాట్లాడారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని వివరించారు. రాష్ట్ర సంపద రాష్ట్ర ప్రజలకు చెందాలని తమ ప్రభుత్వం ఈ గ్యారెంటీలను తీసుకువచ్చింది అన్నారు. గత దశాబ్ద పాలనలో అప్పుల పాలైన తెలంగాణను ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కిస్తున్నామని చెప్పారు. సంపదను సృష్టించి, సృష్టించిన సంపదను ప్రజలకు పంచుతామన్నారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు పోతుందని చెప్పారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించామన్నారు. ఆర్థికంగా ఎదగడానికి క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతను అప్పగించామన్నారు. తెలంగాణలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయబోతున్న మీ సేవ సెంటర్ల నిర్వహణ కూడా మహిళలకు అప్ప చెప్తామని చెప్పారు. మహిళలు ఆర్థిక స్వావలంబన కొరకై తమ ప్రభుత్వం మహిళ స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తుందని వివరించారు.ఆసుపత్రి ప్రారంభం, అభివృద్ధి పనులకు శంకుస్థాపనహైద్రాబాద్ ప్రజాభవన్ నుంచి ఉదయం 7గంటలకు రోడ్డు మార్గాన ఖమ్మంకు చేరుకున్న డిప్యూటి సీఎం భట్టి విక్రమార్కకు జిల్లా అధికార యంత్రాగం, పార్టీ జిల్లా నాయకులు, శ్రేణులు స్వాగతం పలికారు. ఉదయం 11గంటలకు ఆర్‌సిఎం చర్చ్ ఎదురుగా స్థంబాద్రి హస్పిటల్‌ను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఆసుపత్రి మూడవ అంతస్తులో క్యాత్ ల్యాబ్ ను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఆక్కడి నుంచి చింతకాని మండలం గాంధినగర్ కు చేరుకొని రూ.175లక్షలతో గాంధినగర్ నుంచి బొప్పారం వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆ తరువాత మధిర మండలం వంగవీడు గ్రామానికి చేరుకొని రూ. 30 కోట్లతో బోనకల్లు- అల్లపాడు- వంగవీడు గ్రామాల వరకు బిటి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. చిలుకూరు గ్రామంలోని శివాలయం వద్ద రూ.70 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు, రూ.285 లక్షలతో చిలుకూరు నుంచి దొడ్డదేవరపాడు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మధిర మండలం మర్లపాడు గ్రామానికి చేరుకొని. రూ.275 లక్షలతో మర్లపాడు నుంచి పెనుగొలను-సిద్దినేని గూడెం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్తాపన చేశారు. ఆ తరువాత మాటూరు గ్రామానికి చేరుకొని రూ.500 లక్షలతో మాటూరు నుంచి ముస్లీం కాలనీ బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఆనంతరం స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దారి పొడవున ఆయా గ్రామాల ప్రజలు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు ఘనంగా స్వాగతం పలికారు.

## బీచుపల్లి,ఆలయాన్ని,సందర్శించిన జిల్లా ఎస్పీ



ఆలయ ఈవో రామన్ గౌడ్.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాల జిల్లాఎర్రవల్లిమండలంలోనిబీచుపల్లిశ్రీఆంజనేయస్వామిదేవాలయాన్ని ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ తోట శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతోకలిసిసందర్శించుకునిప్రత్యేకపూజలు నిర్వహించారు.వారికిఆలయఈవోరామన్,గౌడ్,అర్చకులుసందీప్,మారుతి, ప్రహ్లాదచారి పూర్ణకుంభంతోస్వాగతం పలికి దేవాలయంలో అర్చనలునిర్వహించారుఈసందర్భంగాఅర్చకులుదేవాలయవిశిష్టతగురించిజిల్లాఎస్పీకి,వివరించారు.అనంతరంఎస్పీని స్వామివారిశేషవస్త్రంతో ఘనంగా సన్మానించారు.అనంతరంతీర్థప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలోఅలంపూర్ సిఐ,ఎస్ఐలు తదితరులు,పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు నోట్బుక్స్ మరియు ఇతర స్టేషనరీ పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) జూన్ 30/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 12వ వార్డు (సి.ఆర్.పి క్యాంప్) లో శ్రీరాములు రాయమల్లు చర్లబుల్ ట్రస్ట్ నిర్వాహకులు శ్రీరాముల విశ్వనాథ్ లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం సుమారు 100మంది స్కూల్ విద్యార్థులకు నోట్బుక్స్ మరియు విద్యార్థులకు ఉపయోగపడే స్టేషనరీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ రాయలింగు ,బండి భాస్కర్, అనుద్దీప్,మాట్లాడుతూ అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదని ఈనాటి బాలలే రేపటి తరం పౌరులని, నోట్ పుస్తకాలు అందుకున్న విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు మరియు సమాజానికి మంచి పేరు తేవాలని రాబోయే తరాలకు సేవ చేయాలని విశ్వనాథ్ దంపతులు కోరారు శ్రీరాముల రాయ మల్లు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపయోగపడే ఇంత మంచి కార్యక్రమం నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని చార్టబుల్ ట్రస్ట్ సేవలు ఇదే విధంగా సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే పడేలా యువతకు సాగాలని ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే అన్ని కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మిత్రులు జెల్లి శ్రీను, ఉమాకాంత్ గంట, మరియు ట్రస్ట్ సభ్యులు వెంకట్ మర్రి కృష్ణ, సంపత్,డేవిడ్, మెల్లం పురుషోత్తం, వేణు, రమేష్,సిరి రాందేవ్, వీరు, రామకృష్ణ, కత్తి శ్రీను,కృష్ణ, మరియు వార్డు పెద్దలు పాల్గొన్నారు

## రామకృష్ణాపూర్ జడ్పీ స్కూల్ 2000 2001 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం



ప్రజా గొంతుక న్యూస్.మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణం జడ్పీ బాయ్స్ %౦% గర్ల్స్ హై స్కూల్‌లో 2000-2001 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థుల మంచిర్యాల ఎం కన్వెన్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది, పూర్వ విద్యార్థులు దాదాపు 24 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి, నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు,కార్యక్రమం అనంతరం గురువులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి మెమోంటోలను అందజేశారు.

## ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ప్రజాగొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి



ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని వరంగల్ పశ్చిమ నియోజవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ముల్కనూర్ శ్రీ సాయి గార్డెన్ లో గ్రామీణ నీటిపారుదల శాఖ ఏఈ రాజమల్లారెడ్డి పదవి విరమణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, రాజమల్లారెడ్డి దంపతులను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ మల్లారెడ్డి ఉద్యోగరీత్య ఏండ్లుగా సుదీర్ఘ సేవలందించారని కొనియాడారు. ఆయన శేష జీవితం సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్ కుమార్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్, జెడ్పిటిసి వంగ రవీందర్, ఎంపీడీవో వీరేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, మండలంలోని వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాధవుడు ప్రబోధించిన గీతాజ్ఞానమే త్రైత సిద్ధాంతం



## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

ప్రజా గొంతుక ప్రతినిధి/యాదాద్రి భువనగిరి జిల్లా/ఆలేరు:

ఆలేరు మండలం లోని టంగుటూరు గ్రామంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక సభ్యుల వారి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది.భగవద్గీత లోని పురుషోత్తమ ప్రాప్తి యోగం అధ్యయం నందు 16 వ శ్లోకము లో క్షర పురుషుడు అని జీవాత్మ గురించి,అక్షర పురుషుడు అని ఆత్మ గురించి,17 వ శ్లోకం లో పురుషోత్తముడు అని పరమాత్మ గురించి చెప్పారు.అంటే జీవాత్మ ఆత్మ పరమాత్మ అనే మూడు ఆత్మలు ఆధ్యాత్మికం లో ముఖ్యమైనవి అని అర్థం.దీని ఆధారంగానే త్రైత సిద్ధాంత భగవద్గీతను గురువు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారు వ్రాశారు.ఒక సిద్ధాంతాన్ని ప్రతిపాదన చేసి శాస్త్ర బద్ధత తో కూడిన జ్ఞానం ను అందించారు.మధ్యాత్మ ఆరాధన తో ధర్మముల స్థాపన జరుగుతుంది., అదే త్రైత సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక-భువనగిరి,జనగాం,చేర్యాల, తొర్రూర్ కమిటీ సభ్యులు దేవేంద్ర,పంచాక్షారీ ,శంకర్, లక్ష్మీనారాయణ,సాయిరాజ్, అశోక్,ఉపేందర్,లింగస్వామి,శివ రామ కృష్ణ,మధుకర్, కోటి, అక్షయ్,శ్రీరామ్ తారక్,లత, లావణ్య,జయమ్మ,సుకన్య, తదితరులు భగవద్గీత ప్రచారం లో పాల్గొన్నారు.

## తెలంగాణలో పోలీసులు డ్రగ్స్‌పై ఉక్కుపాదం

ప్రజా గొంతుక డెస్క్

ఇకపై డ్రగ్స్ తీసుకున్న వారిని క్షణాల్లోనే గుర్తించేలా తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధికారులు అస్త్రాలు సిద్ధం చేస్తున్నారు. తాజాగా, డ్రగ్స్ టెస్టులకు సంబంధించి కొత్త కిట్స్ అందుబాటులోకి వచ్చాయి. ఈ కిట్స్‌తో కేవలం నిమిషాల వ్యవధిలోనే ఓ వ్యక్తి డ్రగ్స్ తీసుకున్నారా.? లేదా.? అనేది నిర్ధారించవచ్చని అధికారులు తెలిపారు. అంతే కాకుండా ఈ కిట్స్ ద్వారా యూరిన్ శాంపిల్ కూడా లేకుండా సదరు వ్యక్తి నిషేధిత డ్రగ్స్ తీసుకున్నారా.? లేదా.? అనేది తెలిసిపోతుందని పేర్కొన్నారు. ఈ కిట్స్ సాంకేతికంగా రుజువయ్యాయని.. దీనికి సంబంధించి టెస్ట్ రిజల్ట్స్‌ను కూడా న్యాయస్థానాలు పరిగణనలోకి తీసుకుంటున్నాయని చెప్పారు. పబ్బుల్లో, ప్రైవేట్ పార్టీల్లో ఎవరైనా డ్రగ్స్ తీసుకుంటే ఈ కిట్స్ ద్వారా వారిని క్షణాల్లోనే పట్టుకోవచ్చని చెబుతున్నారు. యువత మత్తుకు బానిసై.. జీవితాలను ఛిద్రం చేసుకోవద్దని.. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అటు, అధికారులు, పోలీసులు ఎంత కట్టుదిట్టం చేస్తున్నా ఇంకా కొన్ని చోట్ల డ్రగ్స్ కలకలం రేపుతున్నాయి. తాజాగా, హైదరాబాద్ హైటెక్ సిటీ వద్ద నలుగురు వ్యక్తులు డ్రగ్స్‌తో పట్టుబడ్డారు. వారి వద్ద ఒకటిన్నర కిలోల గంజాయిని సీజ్ చేశారు. నిందితులను అరెస్ట్ చేశామని.. మరో నిందితుడు పరారీలో ఉన్నాడని నార్కోటిక్ బ్యూరో ఎస్పీ సాయిచైతన్య తెలిపారు. నిందితులపై మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు చెప్పారు

## మహాజన రైతు సభను జయప్రదం చేయండి

దుమ్ముగూడెం సొసైటీ అధ్యక్షులు కిలిమి ఎల్లారెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ఈనెల 2వ తారీఖున మంగళవారం దుమ్ముగూడెం సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించే ప్రత్యేక మహాజన రైతు సభను జయప్రదం చేయాలని దుమ్ముగూడెం సొసైటీ అధ్యక్షులు కిలిమి ఎల్లారెడ్డి రైతులను కోరారు. ఈ మహాజన సభకు మండలంలోని రైతులంతా హాజరై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రైతుల కొరకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టబోయే రైతు భరోసా పథకం గురించి తగు సలహాలు, సూచనలు అందించవలసిందిగా రైతులను కోరారు.

## మన్ కి బాత్ వీక్షించిన బిజెపి నాయకులు

అనేక కొత్త కొత్త విషయాలు ప్రజలకు తెలిపే గొప్ప కార్యక్రమం మన్ కీబాత్
జీడి మల్లేష్ జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి నెల చివరి ఆదివారం దేశ ప్రజలను ఉద్దేశించి మన్ కీ బాత్ (మనసులో మాట) కార్యక్రమంలో మాట్లాడుతారని అన్నారు. దేశంలోని అనేక రకాల కొత్త కొత్త విషయాలు దేశ ప్రజలతో నరేంద్ర మోడీ పంచుకునే గొప్ప కార్యక్రమం మన్ కి బాత్ అని మల్లేష్ కితాబిచ్చారు. బిజెపి కార్యకర్తలతో కలిసి జమ్మికుంట పట్టణంలోని 179 వ బూత్ లో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. బిజెపి కార్యకర్తలు ప్రతి ఒక్కరూ నరేంద్ర మోడీ మన్ కీ బాత్ లో చెప్పిన అనేక రకాల విషయాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అనంతరం పట్టణంలోని పలు వార్డులలో బిజెపి బూత్ అధ్యక్షులు, కార్యకర్తలతో కలిసి జీడి మల్లేష్ మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్ శీలం శ్రీనివాస్ ఆకుల రాజేందర్ పల్లపు రవి మోతె స్వామి అప్పం మధు యాదవ్ తుడి రవిచంద్ర రెడ్డి కైలాస కోటి గణేష్ కొమ్మ అశోక్ మేక సుధాకర్ రెడ్డి బల్సుకురు రాజేష్ మోడం రాజు రాచపల్లి ప్రశాంత్ బూరుగుపల్లి రామ్ గర్రెపల్లి నిరుప రాణి కన్నబోయిన బద్రి కుంభాల వెంకటరాజ్యం రాపర్తి ప్రవీణ్ వేముల జగన్ ముకుంద సుధాకర్ అప్పల రవీందర్ కొండపర్తి ప్రవీణ్ దార కృష్ణ ఊడుగుల మహేందర్ బొజ్జ శరత్ కనమల లక్ష్మి మైస భాగ్య కొండల సులోచన కేశ స్వరూప దేవులపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బూర్గుల సౌత్ గ్లాస్ పరిశ్రమ మృతి సంఘటనలో సందేహాలు ని వృత్తి చేయాలి

సౌత్ గ్లాస్ పరిశ్రమ మృతి చెందిన బాధితుల తరపున షాద్నగర్ బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ ప్రశ్న

ప్రజా గొంతుక /షాద్ నగర్



షాద్ నగర్ లోని బూర్గుల గ్రామ పరిధిలో ఉన్న సౌత్ గ్లాస్ పరిశ్రమలో జరిగిన మృతికి సంబంధించి అధికారులు అనుసరిస్తున్న విధానాలపై సందేహాలను నివృత్తి చేయాలని పోలీస్ మరియు రెవెన్యూ అధికారులపై ఉందని బహుజన్ సమాజ్ పార్టీ షాద్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు న్యాయవాది దొడ్డి శ్రీనివాస్ మీడియాకు తెలిపారు,

బాధితులు దాదాపుగా 5 మందికి పైగా చనిపోయి ఆస్పత్రులలో గాయాలపాలైన కేసులో రెండు సంవత్సరాలు శిక్ష పడి కేసులో నమోదు చేయడము కరెక్ట్ కాదనిపిస్తుందన్నారు కంపెనీ యజమాని నిర్లక్ష్యం అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనబడుతుందని ఇప్పటివరకు కంపెనీ యజమానిని అరెస్టు చేయలేదంటే అధికార పార్టీల అండదండలు కంపెనీ యజమానికి ఉన్నందునే అరెస్ట్ కు వెనకడుగు వేస్తున్నారన్నారు, అన్యం పుణ్యం తెలియని పేద కుటుంబాలు పొట్ట చేత పట్టుకొని బ్రతకడానికి వచ్చి మరణిస్తే, మరణానికి కారకులైన నిందితులను శిక్షించి బాధితులకు నష్టపరిహారం ఇప్పించడంలో అధికారులు చొరవ చూపాలని తెలిపారు,

## ఉద్యమ స్ఫూర్తిని బావి తరాలకు అందించేలా జనగామ జిల్లా స్ఫూర్తి స్థూపం నిర్మాణం

జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున లింగయ్య
ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



జనగామ ఉద్యమ స్ఫూర్తిని బావి తరాలకు అందించేలా జనగామ జిల్లా స్ఫూర్తి స్థూపం నిర్మాణం చేపట్టాలని జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున లింగయ్య అన్నారు.జనగామ జిల్లా ఉద్యమంలో జనగామ చరిత్రకు మూలమైన జైన స్థూపాన్ని జనం దీక్షల ప్రాంతంలో ప్రతిష్టించడం జరిగింది.జనగామ జిల్లా ఏర్పాటు అయ్యాక జిల్లా ఉద్యమం,జిల్లా స్థూపం నిలక్ష్యానికి గురైంది.జిల్లా ఏర్పడి 8 సం.లు పూర్తి అవుతున్న సందర్భంగా జనగామ చరిత్ర,జనగామ ఉద్యమం భావితరాలకు అందించేందుకు జనగామ జిల్లా జెఎసి ఆద్వర్యంలో కేంద్రంలో "జనగామ జిల్లా ఉద్యమ స్ఫూర్తి స్థూపం" పునః ప్రతిష్ట చేయాలని జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున లింగయ్య చేతుల మీదుగా "జనగామ జిల్లా ఉద్యమ స్ఫూర్తి స్థూపం" పోస్టర్ విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జెఎసి కన్వీనర్ మంగళంపల్లి రాజు,గన్ను కార్తీక్,తుంగ కౌశిక్,ఆసర్ల సుభాష్, సురేష్,వినోద్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిపి, షుగర్ ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన..



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

జగిత్యాల సరోజినీ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం రాయికల్ మండల్ అల్లిపూర్ గ్రామంలో బిపి, షుగర్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు, ఈ సందర్భంగా సరోజినీ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ గొల్లపల్లి రవి, డాక్టర్ నాగెల్లి కృష్ణ తేజ గ్రామంలోని సుమారు 300 మందికి బిపి షుగర్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు, అనంతరం డాక్టర్ గొల్లపల్లి రవి, డాక్టర్ నాగెల్లి కృష్ణ తేజ లను గ్రామ ప్రజలు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి ఆర్ఎంపీలు వెంకటేశ్వర్లు, గణేష్, నాగభూషణంసరోజినీ హాస్పిటల్ మేనేజ్మెంట్ పన్నీరు సతీష్ , సిబ్బంది మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కే యస్ జి యవసేన వార్షికోత్సవం

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జూన్ 30



పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండల కేంద్రంలో కే యస్ జి యవసేన వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది కాట శ్రీనివాస్ గౌడ్ అడుగు జాడలో నడుస్తూ కే యస్ జి యవసేన ఆధ్వర్యంలో పటాన్ చెరు నియోజకవర్గంలో ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్నాము ముందు ముందు ప్రజా సేవలో కే యస్ జి యవసేన ఉంటుంది ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగ్ రావు, గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మద్ది వీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్ది ప్రతాప్ రెడ్డి, ఎంపీటీసీలు నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్ , తులసిదాస్, మహేష్, నరేందర్ గౌడ్, కే యస్ జి యవసేన జిన్నారం, గుమ్మడిదల మండల అధ్యక్షులు సురేష్, సుధాకర్ , సభ్యులు మల్లేష్, నాగరాజు, మోహన్, నవీన్ మరియు మండల నాయకులు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు

## 33 కె.వి టాపింగ్ లైన్ లో ఏబి స్విచ్ ఏర్పాటు చేసే క్రమంలో...

ఇటిక్యాల సబ్ స్టేషన్ కు విద్యుత్ సరఫరాలో అంతరాయం.

ఏడిఈ సయ్యద్ చిన్న మక్బుల్ పాషా.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా షాప్ రిపోర్టర్ గద్వాల జిల్లా.



సోమవారం న 132 కె.వి అలంపూర్ సబ్-స్టేషన్ నుండివచ్చే33కె.విఉండవెల్లి ఫీడర్ పరిధిలోని 33/11 కె.వి ఇటిక్యాల సబ్-స్టేషన్ కు వెళ్లే 33 కె.వి టాపింగ్ లైన్లో ఏబి స్విచ్ ఏర్పాటు చేయటం జరుగుతుందనీ,అలంపూర్ డివిజన్ విద్యుత్ శాఖఏడిఈ,చిన్నమక్బుల్ భాష మరియుఎర్రవల్లి మండల విద్యుత్ ఏఈ జి.వెంకటేశ్వరరావు లు,పత్రికాప్రకటనలోతెలియజేశారు. కావున33/11కె.విఇటిక్యాల సబ్ స్టేషన్ కు ఉదయం 08:00 నుండి 11:00 గంటల వరకు విద్యుత్,సరఫరాలోఅంతరాయంఉంటుందనీ,వారు తెలియజేశారు. కావున ఇటిక్యాల సబ్ స్టేషన్ పరిధి లోనిఆయా గ్రామాలకు విద్యుత్, సరఫరాలోఅంతరాయం ఉంటుందని,కావున విద్యుత్,వినియోగదారులందరూ పై విషయాన్ని గమనించి, విద్యుత్ అధికారులకుసహకరించగలరని ఏ డి ఈ, ఏఈ లు తెలియజేశారు.

# వ్యవసాయ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

## వ్యవసాయ జిల్లా ప్రధాన కార్యదర్శి నారీ ఐలయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ నల్లగొండ జిల్లా



భూమిలేని పేదలకు 12 వేల రూపాయలు కౌలు రైతులకు 15వేల రూపాయలు ఇస్తామన్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం రోజున నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు 12 వేల రూపాయలు కౌలు రైతులకు 15 వేల రూపాయలు ఇల్లు లేని వ్యవసాయ పేదలకు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇస్తామన్న హామీలను తక్షణమే నెరవేర్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని పేదలను కౌలు రైతులను ఇండ్లు ఇండ్ల స్థలాలు లేని పేదలను తెల్ల రేషన్ కార్డు లేని వారిని పింఛన్లకు అర్హత కలిగిన వాళ్లను ఇప్పటివరకు గుర్తించకపోవడం ఆందోళన కలిగిస్తుందని తెలియజేశారు లబ్ధిదారులను గుర్తించకుండా సంక్షేమ పథకాలను ఎట్లా అమలు చేస్తారని ప్రశ్నించారు . రాష్ట్రంలో కట్టి పడవుగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే ఇండ్లు లేని పేదలకు పంచాలని అలాగేప్రభుత్వ భూములను పేదలకు పంచాలని లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల ఆక్రమణకు సిద్ధపడతామని తెలిపారు.రెండు సంవత్సరాలకు ఒకసారి పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతన జీవోను సవరించాల్సి ఉన్న 2012 నుండి కేసీఆర్ అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో సవరించలేదని దీని మూలంగా రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ కార్మికులు ఆర్థికంగా నష్టపోయారని తెలియజేశారు తెలంగాణ ప్రభుత్వం వెంటనే వేతన జీవోను సవరించి గ్రామాల్లో రెవిన్యూ సభలు నిర్వహించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలి 600 రూపాయలు వ్యవసాయ రంగంలో అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు.వేలాది కుటుంబాలకు జీవనాధారంగా మారిన సింగరేణిని కేంద్ర ప్రభుత్వం ప్రవేటీకరణ చేయాలని ప్రయత్నిస్తుందని వెంటనే సింగరేణి ప్రైవేటీకరణను ఆపి లేయాలని డిమాండ్ చేశారుసింగరేణి ప్రైవేటీకరణ అయితే వేలాది కుటుంబాలు వీధిన పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడంతో పాటు చౌక ధరకు అమ్మివేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న దుస్థితి భారతావనిలో నెలకొన్నదని విమర్శించారు .పెట్టుబడిదారులకు వత్తాసు పలికి వేల కోట్ల రూపాయలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న మోడీ కుట్రలో భాగంగా సింగరేణి కర్మగారం ప్రైవేటీకరణ చేయాలని, చూస్తున్నాడని మోడీ నిర్ణయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై సింగనేని రక్షణ కోసం పోరాడాలని కోరారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ కత్తుల లింగస్వామి మన్నే బిక్షం చింతపల్లి లోర్దు మారయ్య బొడ్డు బాల సైదులు తదితరులు పాల్గొన్నారు

## జాబ్ క్యాలెండర్ అమలుకు ప్రభుత్వం ప్రయత్నాలు!..

### మహాదేవపూర్ తాజా మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- కొత్త ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో కొలువుల జాతర కొనసాగుతోందని, ఈ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగులకు భరోసాగా నిలబడిందని మహాదేవపూర్ తాజా మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్ అన్నారు. నిరుద్యోగుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆమె ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పేపర్ల లీకేజీలు, రిజర్వేషన్ల వివాదాలు, ఫలితాల నిలిపివేతలు, కోర్టు కేసులు నిరుద్యోగులకు కంటి మీద కునుకు లేకుండా చేశాయని, దాదాపు నాలుగు లక్షల మంది దరఖాస్తు చేసుకున్న గ్రూప్ 1 పరీక్షను హైకోర్టు రెండు సార్లు రద్దు చేసిందని గుర్తు చేశారు. గత పాలకవర్గాన్ని తప్పించి కొత్త ఛైర్మన్ ను, బోర్డు సభ్యులను నియమించిందని, యూపీఎస్సీ తరహాలో టీఎస్పీఎస్సీ పరీక్షల నిర్వహణను కూడా కట్టుదిట్టం చేసిందని ఆమె తెలిపారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి యూపీఎస్ సీ ఛైర్మన్ ను కలిసి జాతీయ స్థాయిలో అనుసరిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారని మహాదేవపూర్ తాజా మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్ అన్నారు. గత ప్రభుత్వ హయంలో వివిధ రిక్రూట్మెంట్ బోర్డుల పరిధిలో ప్రధాన అడ్డంకిగా మారిన కోర్టు కేసుల చిక్కుముడులన్నింటినీ ఒక్కటొక్కటిగా కొత్త ప్రభుత్వం అధిగమించిందని, అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే మొత్తం 28,942 మందికి ప్రభుత్వం ఉద్యోగ నియామక పత్రాలను అందించిందని ఆమె తెలియజేశారు. మెడికల్ అండ్ హెల్త్ రిక్రూట్మెంట్ బోర్డు, పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ద్వారా మొత్తం 28,942 పోస్టులను కొత్త ప్రభుత్వం భర్తీ చేసిందని, వీటిలో 15,371 పోస్టులకు పురుషులు ఎంపిక అవ్వగా.. మిగతా 13,571 పోస్టులను మహిళలు సాధించారన్నారు. గతంలో నియామకాల్లో అడ్డంకిగా ఉన్న రిజర్వేషన్లు, రోస్టర్ పాయింట్ల విషయంలోనూ కోర్టు తీర్పులకు అనుగుణంగా కొత్త ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని అనుసరించిందని ఆమె తెలిపారు. అలాగే ఉద్యోగ నియామకాలతో పాటు జాబ్ క్యాలెండర్ను అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టిందని, అందులో భాగంగానే గతంలో రెండుసార్లు రద్దయిన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించిందని, అందుకు సంబంధించి టీజీపీఎస్సీ రేపో ఎల్లుండో ఫలితాలను వెల్లడించేందుకు సన్నాహాలు చేస్తోందని సమాచారం అందించారు. మరోవైపు గ్రూప్ 2 పరీక్షలను షెడ్యూలు ప్రకారం ఆగస్టులో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోందని మహాదేవపూర్ తాజా మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్ తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2022 నుంచి ఇప్పటివరకు 27 ఉద్యోగ ప్రకటనలు జారీ చేయగా.. గత ప్రభుత్వ హయాంలో పేపర్ల లీకేజీలతో 5 ఉద్యోగ నోటిఫికేషన్లకు సంబంధించిన రాత పరీక్షలు రద్దయ్యాయని, అప్పుడు నిర్వహించిన పరీక్షల ఫలితాలు ఒక్కటి కూడా వెల్లడి కాలేదని ఆమె తెలిపారు. కొత్త ప్రభుత్వం నియమించిన టీజీపీఎస్సీ బోర్డు వేగంగా ఈ ప్రక్రియను పూర్తి చేసిందని, అప్పుడు పెండింగ్లో పెట్టిన గ్రూప్ 4 ఫలితాలను విడుదల చేసిందని, ప్రస్తుతం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోందని ఆమె అన్నారు. ఇక 1540 ఏఈఈ పోస్టులకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాల పరిశీలన కూడా పూర్తయిందని, వ్యవసాయ, మెకానికల్, ఎలక్ట్రికల్ విభాగాల సెలెక్టెడ్ లిస్ట్ కూడా విడుదలైందని ఆమె తెలిపారు. అలాగే 581 వసతి గృహ సంక్షేమాధికారుల పోస్టులకు పరీక్షలు ఈనెల 29తో ముగియనున్నాయని, గతంలో ఎన్నడూ లేని విధంగా 11062 పోస్టులను మెగా డీఎస్సీని ప్రభుత్వం ప్రకటించిందని, టెట్ 2024ను ప్రశాంతంగా నిర్వహించిందని మహాదేవపూర్ తాజా మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్ తెలియజేశారు.



## రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలి

జిల్లా బీజేవైఎం కోఆర్డినేటర్ అనిల్ కుమార్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా బీజేవైఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు.విద్య సంస్థలు ప్రారంభం అయినప్పటికి విద్య శాఖ మంత్రిని నియమించకపోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన లోపం అని ఏద్దేవా చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచోకొని విద్యాశాఖకు మంత్రిని నియమించాలని కోరారు. ఎన్నికలో ఏన్నో మాయమాటలు చెప్పి మోసపురితమైన వాగ్దానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి ఆరు నెలలు గడుస్తున్నా విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడం ఎంత వరకు సమంజసని ప్రశ్నించారు దిశ నిర్దేశం చేయాల్సిన ఆ శాఖకు మంత్రి లేకపోవడం వల్ల సమయనుకూలంగా నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారని వెల్లడించారు రానున్న అన్ని పరీక్షలు నిర్వహించడంతో పాటు పలు జాతీయ రాష్ట్ర పరీక్షలు పటిష్టంగా నిర్వహించవలసి ఉంటుంది.ఇందుకు విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించలని డిమాండ్ చేశారు లేని యెడల బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న రాష్ట్ర ప్రభుత్వం పై ఉద్యమలు చేయడానికి సిద్దంగా ఉన్నామని వెల్లడించారు.

## ప్రజాసేవలో మల్లంపేట్ కౌన్సిలర్..



గ్రీన్ పార్క్ వెంచర్లో నీళ్ల సమస్యలు తీర్చిన మల్లంపేట్ 22వ వార్డ్ కౌన్సిలర్ షామీర్పేట్ సంధ్య హనుమంతరావు..

ప్రజా గొంతుక న్యూస్/ మల్లంపేట్/ తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెళ్లిమెల్లి సురేష్..

కుత్బుల్లాపూర్ నియోజక దుండిగల్ మున్సిపల్ పరిధిలోని మల్లంపేట్ గ్రామంలో గ్రీన్ పార్క్ వెంచర్లు నీళ్ల సమస్యతో బాధపడుతున్న బాధితులకు స్థానిక టిఆర్ఎస్ కౌన్సిలర్ అండగా ఉండి %ఎవీఔూ% వాటర్ బోర్డ్ తో మాట్లాడి కాలనీవాసులు పడుతున్న కష్టాల్ని వివరించి ప్రతి ఇంటికి వాటర్ కనెక్షన్ ఇప్పించి వాళ్ల బాధలు తీర్చిన మల్లంపేట్ 22 వార్డ్ కౌన్సిలర్ షామీర్పేట్ సంధ్యా హనుమంతరావు ప్రజాసేవలో ప్రతినిత్యం ముందు ప్రజా సమస్యలపై పోరాడుతూ అనునిత్యం ప్రజలతో మమేకమై ఉంటున్నహనుమంతరావుకి కాలనీవాసులు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.



## కొట్టక పోయిన అప్రోచ్ బ్రిడ్జి

భద్రాచలం రహదారి రాకపోకలు బంద్

అధికారుల నిర్లక్షమ,కాంట్రాక్ అలసత్వం ప్రజలు ఇబ్బందులు

తక్షణం చర్యలు తీసుకోవాలి సిపిఐ రాష్ట్ర నేత నరాటి ప్రసాద్

ప్రజా గొంతుక జూన్ 30 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



ములకలపల్లి మండలం లో ములకలపల్లి మార్గం నుడి తాళ్లపాయి పంచాయతీ మీదిగా భద్రాచలం వెళ్ళు రహదారి మధ్యలో గల బ్రిడ్జి ని తొలిగించి నూతన వంతెన టెండర్ ను తీసుకున్న గుత్తే దారు వంతెన కూల్చి తాత్కాలికకంగా తురలు వేసినారు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు కు అప్రోచ్ కొట్టుక పోవటం తో భద్రచలం నుండి ములకలపల్లి వైపు వచ్చే ప్రజల కు ఇబ్బందులు తలెత్తడం జరిగింది.కావున తక్షణం నిర్లక్షము గా ఉన్న అదికారులు,కాంటాక్టరు పై చర్యలు తీసుకోవాలి అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ డిమాండ్ చేశారు.మండల కార్యదర్శి ఎండి యూసుఫ్,నరాటి రమేష్,అనుముల సాయి,వీరు తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా సోమాలమ్మ అమ్మవారి జాతర



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// చర్ల //

చర్ల మండలం పూజారి గూడెంలో నాయకపోడు గివిజనల్ ఆరాధ్య దైవమైన సోమాలమ్మ తల్లి జాతర మహెూత్సవం అత్యంత వైభవంగా జరిగింది. పూజారిగూడెంలోని అమ్మవారి ఆలయంలో సంప్రదాయంగా జరిగింది. పూర్వ ఆచారాల మేరకు ఈ జాతర మహెూత్సవం కనుల పండుగ సాగింది. అమ్మవారిని కొలిచి తమ కోర్కెలు తీర్చాలని వేడుకున్నారు. గిరిజన పూజారుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. గ్రామాలు సుభిక్షంగా ఉండాలని చక్కటి వర్షాలతో పంటలు మంచిగా పండాలని ఆకాంక్షిస్తూ నాయకపోడు పూజారులు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. మేళతాళాలతో ఆలయం నుంచి నాయకపోడు గిరిజనులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేసిన కుండలలో ప్రత్యేకంగా అభిషేక జలాలను ఊరేగింపుగా తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా పూనకాలతో గిరిజనులు ఆధ్యాత్మిక చింతనలు ఊగిపోయారు. ఈ జాతర మహెూత్సవాల విశిష్టతను గ్రామ పెద్ద పూజారి లక్ష్మీనారాయణ వివరించారు. ఐదు రోజులపాటు జరిగే ఈ జాతర మహెూత్సవంలో వివిధ ప్రాంతాల నుంచి నాకిపోడు గిరిజనులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి పూజలు చేశారు. అమ్మవారిని కొలిచి మొక్కుబడులు సమర్పించారు. సోమాలమ్మ దేవత తో పాటు ధర్మరాజు, కచ్చరాజుకు, ఎర్రమ్మ తల్లికి గిరిజనులు మొక్కుబడులు సమర్పించారు. సోమాలమ్మ గుట్ట వద్ద నాయకపోడు సోమవారం నిర్వహించే సాంప్రదాయకరతో ఈ జాతర మహెూత్సవం ముగుస్తుంది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.

## కాశీనగరంలో స్వయంభు లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండల పరిధిలోని కాశీనగరం గ్రామంలో పంట పొలాల్లో వెలసిన లక్ష్మీదేవి రాతి శిలా విగ్రహానికి వేద పండితులు రాఘవ శర్మ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామస్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సప్తమాతృకల లో ఒక రూపంగా ఉన్న ఈ గ్రామ దేవత స్వయంభు మాతా... లక్ష్మీదేవి ప్రతిమకు నూతన ఆలయాన్ని నిర్మించి ప్రత్యేక హెూమాధి కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల గ్రామమంతా సుభిక్షంగా ఉంటూ సమృద్ధిగా వర్షాలు పడి పాడి పంటలతో ధన ధాన్య వృద్ధి కలుగుతాయని వేద పండితులు రాఘవ శర్మ భక్తులకు హితవు పలికారు. అనంతరం సాయంత్రం అమ్మవారి ప్రతిమకు 101 బిందెల నీళ్లతో స్నానం చేయించి, గ్రామం పురవీధుల్లో మేళతాళాలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అమ్మవారి పసుపు, కుంకుమ, గాజులు పంపిణీ చేశారు.

## మండల కేంద్రంలో ఘనంగా క్రికెట్ అభిమానుల సంబరాలు

జై హింద్ జై భరత్ అని యువకుల జోష్

ప్రజాగొంతుక,చౌడాపూర్:



చౌడాపూర్ మండల కేంద్రంలో యువనాయకులు %ట%20 వరల్డ్ కప్ థ్రిల్లింగ్ ఫైనల్లో సౌతాఫ్రికాపై భారత్ 7 పరుగుల తేడాతో విజయం సాధించడంతో మండల కేంద్రంలో యువకులు ఘనంగా జై భరత్ జై హింద్ నినాదాలతో జాతీయ పథకం పట్టుకొని ఘనంగా సంబరాలు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సల్మాన్ మాట్లాడుతూ షార్ట్ ఫార్మాట్లో రెండోసారి ప్రపంచ విజేతగా నిలిచింది.టీమ్ ఇండియా బౌలర్లు కట్టడి చేశారు. ప్రపంచం మొత్తం గర్వించే విధంగా భారత్ గెలవడంతో చాలా సంతోషం అని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో షేక్ ఇస్మాయిల్,సల్మాన్,నిరంజన్,నయీమ్,ఉస్మాన్,అజ్మీరి ఇమ్రాన్,అర్షద్,షోను,తదితరులు పాల్గొనడం జరిగింది.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన...



యువ నాయకులు ఏగోలపుసదయ్యగౌడ్

ప్రజా గొంతుక పెద్దపల్లి : పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం ఉషన్న పల్లి గ్రామంలో బీజేపీ కార్యకర్త ధరణి మణికంఠ నాయనమ్మ ధరణి అమృతమ్మ గత కొన్ని రోజుల క్రితం మృతి చెందారు ఆదివారం మృతురాలు ధరణి అమృతమ్మ ఇంటికి వెళ్లి వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర యువ నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు కుస రాజు, ముస్కు సంపత్ రెడ్డి, ఎంతల రమేష్,ముస్కు శివరామ కృష్ణ, కుస రాజు,మంద రామన్న,ఎర్ర రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోవుల సంరక్షణకు విరాళం అందజేత



ప్రజా గొంతుక పెద్దపెల్లి :

సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోవుల సంరక్షణ కోసంవిరాళం అందజేశారు.ఆదివారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని మార్కండేయ కాలనీ లోని శ్రీ ధర్మశాస్త్ర గోశాలకు విరాళం అందజేసి మరొసారి వాకర్స్ మానవత్వాన్ని నిరూపించుకున్నారు.మూగజీవాలైన గోమాతలు ఎండలో ఎండుతూ వర్షంలో తడుస్తున్నాయని వాటికి గోశాల నిర్వాహకులు రేకుల షెడ్డు నిర్మాణం చేపట్టారు. రేకుల షెడ్డు నిర్మా ణం లో భాగంగా తమవంతు సహకారంగా సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వాకర్ ఆధ్వర్యంలో షెడ్డు నిర్మాణానికి వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ డాక్టర్ ఐల రమేష్,చొప్పరి సుమన్ వాకర్స్ తో కలిసి పదివేల రూపాయల విరాళాన్ని గోషాల నిర్వాహకులకు అందజేశారు.ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు బండారి సూర్య వాకర్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి భాస్కర్,సాదుల సుగుణాకర్, పల్ల సురేష్,కామని వెంకటేశం, శ్రీకాంత్,మల్లేశం,కొలిపాక రవి,ఉల్లంగుల శ్రీనివాస్, కొమరవెల్లి శ్రీనివాస్, కాశీం సుంకవేణు,రామచంద్రం,రామకృష్ణప్రశాంత్, నల్ల మధు సోడా శ్రీను, ప్రభాకర్,ఎల్లయ్య, సామల విద్యాసాగర్,తోపాటు అధిక సంఖ్యలో వాకర్స్ పాల్గొన్నారు.

## ఎంపీని సన్మానించిన బచ్చన్నపేట కాంగ్రెస్ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ /బచ్చన్నపేట మండలం

భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపొందిన అనంతరం మొదటిసారిగా జనగామ నియోజకవర్గంలోని ప్రముఖ దేవస్థానం, కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి దేవాలయంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యేకొమ్మూరి ప్రతాప్ రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ ఎంపీ ని , శాలువలతో తో సన్మానించారు. ఈ సందర్భంగా , శివరాజ్ యాదవ్, మాసాపేట రవీందర్ రెడ్డి, నల్ల నాగుల వెంకట్ చారి, ఎద్దు హరీష్ ,జ్యోతిభాస్కర్, సందెల రాములు, నారాయణరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎంను కలిసినవాస్విక్ గ్రూప్ ఛైర్మెన్ నిడిగొండ నరేష్



ప్రజా గొంతుక /హైదరాబాద్

వాస్విక్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ని వారి నివాసంలో పలు రాష్ట్రాల పారిశ్రామిక ములకత్ కావడం జరిగింది. అనంతరం శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందించి వివిధ రాష్ట్రాల పారిశ్రామిక వేత్తలందరిని పరిచయం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో నెలకొల్పవలసిన పరిశ్రమల గురుంచి,చిన్న మధ్యతరహా పరిశ్రమలకి అందించవలసిన తోడ్పాటు గూర్చి చర్చిస్తూ వీటి ద్వారా యువతకి ఉపాధి ఉద్యోగ అవకాశకల్పనకి పలు సూచనలు అందిస్తూ రాష్ట్రంలోని పలు అభివృద్ధి అంశాలపై కూలంకుషంగా చర్చించడం జరిగింది.అదేవిధంగా వాస్విక్ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న పలు సామాజిక సేవ అంశాలపై చర్చించడం జరిగింది.

## మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలి



చండూరు జనసభలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి
ప్రజా గొంతుక / చండూరు ప్రతినిధి నక్క సిరియాల

చండూర్ : జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఆదివారం మునుగోడు నియోజకవర్గం చండూరు మండల కేంద్రంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు సుదర్శన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాదిగలను ఉద్దేశించి మాట్లాడుతూ ఉమ్మడి రిజర్వేషన్లో భాగంగా మాదిగలకు 7 శాతం ఇస్తే మాదిగలు తీవ్రంగా నష్ట పోతారని గడిచిన కాలంలో మాదిగలు తెలంగాణ రాష్ట్రం లో అతిపెద్ద కులంగా అవతరించిందని జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యధికంగా మాదిగలు ఉన్నారన్నారు. రిజర్వేషన్లు కల్పిస్తే అభివృద్ధి చెందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు నక్క మహేష్, జోగు గణేష్, బోరెల్లి సురేష్, జిల్లా కార్యదర్శి దండు పరుశురాం, నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు బుడిగపాక లక్ష్మన్, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు మేడి చంద్ర స్వామి, దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు నాగిళ్ళ రవి, కలకొండ పరమేష్, జంగయ్య, పందుల సురేష్, కురుపాటి రవి. శంకర్, జగాల్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.